


manavaarthamirror.com

# వార్త మిర్రర్

గురువారం,
ఆగస్టు 27, 2026

తెలుగు డిజిటల్ దినపత్రిక

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


## తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్‌కు సన్నాహాలు ముమ్మరం

### పెట్టుబడుల ఆకర్షణే లక్ష్యంగా కమిటీల బలోపేతం.. ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు

హైదరాబాద్, ఆగస్టు 26 : తెలంగాణ రైజింగ్--ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్--2026 నిర్వహణకు రాష్ట్ర ప్రభుత్వం సన్నాహాలను ముమ్మరం చేసింది. మహాత్మా పూలే ప్రజాభవన్‌లో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన కేబినెట్ సబ్ కమిటీ సమావేశంలో సమ్మిట్ ఏర్పాట్లపై సమీక్ష నిర్వహించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు సమావేశంలో పాల్గొన్నారు. సమ్మిట్ నిర్వహణ కోసం ఏర్పాటు చేసిన వివిధ కమిటీలను నిపుణులు, కీలక ప్రభుత్వ అధికారులతో మరింత బలోపేతం చేయాలని సమావేశంలో నిర్ణయించారు. సమ్మిట్ ఏర్పాట్లు, సమన్వయం, తక్షణ నిర్ణయాల కోసం ప్రత్యేక వార్‌రూమ్ ఏర్పాటు చేయడంపై కూడా చర్చించారు.

**పెట్టుబడుల కోసం దేశ, విదేశాల్లో రోడ్‌షోలు**

గ్లోబల్ సమ్మిట్‌కు దేశీయ, అంతర్జాతీయ పెట్టుబడిదారులను పెద్ద ఎత్తున ఆకర్షించేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తున్నారు. ఇందులో భాగంగా దేశంలోని ప్రధాన నగరాలతో పాటు విదేశాల్లోనూ రోడ్‌షోలు నిర్వహించాలని నిర్ణయించారు. పెట్టుబడిదారులకు ఆహ్వానాలు పంపే ప్రక్రియను వేగవంతం



చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే వివిధ సంస్థలతో కుదిరిన అవగాహన ఒప్పందాలు (వీశీఖం) ఎంతవరకు కార్యరూపం దాల్చాయన్న అంశంపైనా సమావేశంలో సమీక్షించారు. తెలంగాణలో పెట్టుబడులకు ఉన్న అవకాశాలు, రాష్ట్ర పారిశ్రామిక విధానాలు, మౌలిక వసతులు, వివిధ రంగాల్లో అందుబాటులో ఉన్న అవకాశాలను ప్రపంచ పెట్టుబడిదారులకు వివరించి భారీ పెట్టుబడులను ఆకర్షించడమే గ్లోబల్ సమ్మిట్ ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోంది.

## పోలవరం వద్ద గోదావరికి పోటెత్తుతున్న వరద.. 48 గేట్లు ఎత్తివేత



## పేపర్ లీక్ ఆరోపణలు.. మహారాష్ట్ర డ్రగ్ ఇన్‌స్పెక్టర్ రిక్రూట్‌మెంట్ రద్దు




## కోదాడ సమీపంలో ఘోర రోడ్డు ప్రమాదం

ప్రైవేట్ బస్సు బీభత్సం.. ఆరుగురు దుర్మరణం..

నిలిచిపోయిన ట్రాలీ లారీని వెనుక నుంచి ఢీకొట్టిన బస్సు

మృతుల్లో ఐదుగురు మహిళలు.. ముగ్గురు సాఫ్ట్‌వేర్ ఉద్యోగులు

హెచ్చరిక బోర్డులు లేకపోవడమే ప్రమాదానికి కారణమా?



కోదాడ: హైదరాబాద్-విజయవాడ జాతీయ రహదారిపై మరో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సూర్యాపేట జిల్లా కోదాడ మండలం దోరకుంట సమీపంలో బుధవారం తెల్లవారుజామున జరిగిన ప్రమాదంలో ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. మరో 15 మంది తీవ్రంగా గాయపడ్డారు. వీరిలో ఇద్దరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు పోలీసులు తెలిపారు. 42 మంది ప్రయాణికులతో హైదరాబాద్ నుంచి ఏలూరుకు వెళ్తున్న ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు.. రోడ్డుపై ప్రమాదానికి గురై డివైడర్‌పై సగం నిలిచిపోయిన ట్రాలీ లారీని వెనుక నుంచి బలంగా ఢీకొట్టింది. లారీలో ఉన్న ఇనుప పిల్లర్లు

(మిగతా 2వ పేజీలో)



## ఒలింపిక్స్-2026పై సీఎం ఫోకస్..

తెలంగాణ క్రీడాకారులకు గ్లోబల్ ట్రైనింగ్.. కేఎన్‌ఎస్‌యూతో ఒప్పందం

ప్రపంచస్థాయి శిక్షణతో తెలంగాణ అథ్లెట్లకు కొత్త అవకాశాలు

స్పోర్ట్స్ సైన్స్, హైపెర్ఫార్మెన్స్‌పై కేఎన్‌ఎస్‌యూతో ఒప్పందం

ఒలింపిక్స్ కోసం ప్రతిభావంతులైన క్రీడాకారులను తీర్చిదిద్దే లక్ష్యం

హైదరాబాద్: తెలంగాణ క్రీడారంగాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లే దిశగా రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక అడుగు వేసింది. యువ క్రీడాకారులకు అత్యున్నత స్థాయి శిక్షణ అందించడంతో పాటు.. ప్రపంచస్థాయి క్రీడా ప్రమాణాలను రాష్ట్రంలో అందుబాటులోకి తీసుకురావడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.

## నేపాల్‌లో ప్రకృతి విలయం!

మెరుపు వరదల్లో 157 మందికిపైగా మృతి

750 మందికిపైగా గల్లంతు

గల్లంతైన వారిలో 133 మంది భారతీయులు

వందలాది ఇళ్లు, వంతెనలు, రహదారులు ధ్వంసం

సహాయక చర్యల్లో నిమగ్నమైన నేపాల్ సైన్యం

బాధితులకు అన్ని విధాలా సాయం : ప్రధాని మోదీ

కర్మాండు/న్యూఢిల్లీ: హిమాలయ దేశం నేపాల్‌లో ప్రకృతి ప్రకోపం బీభత్సం సృష్టించింది. భూకంపం ధాటికి కొండచరియలు విరిగిపడటంతో పాటు హిమానీనదాల మంచు భారీగా నదుల్లోకి చేరింది. దీంతో భోటెకోశి నది ఒక్కసారిగా ఉప్పొంగి మెరుపు వరదలకు దారితీసింది. రాసువా, ధాడింగ్ సహా పలు జిల్లాల్లో వరదలు విధ్వంసం సృష్టించాయి. స్థానిక మీడియా కథనాల ప్రకారం 157 మందికిపైగా మృతి చెందగా.. 750 మందికిపైగా ఆచూకీ లేకుండా పోయారు. బుధవారం ఉదయం టిబెట్ సరిహద్దులోని కొడారీ ప్రాంతంలో 4.4 తీవ్రతతో భూకంపం

(మిగతా 2వ పేజీలో)



## ఇక రాష్ట్రమంతటా 'సంజీవని'.. సీఎం చంద్రబాబు కీలక ఆదేశాలు

జనవరి 1 నుంచి ఏపీలో 'సంజీవని' ప్రాజెక్టు అమలు

కుప్పం, చిత్తూరులో విజయవంతం కావడంతో రాష్ట్రవ్యాప్తంగా విస్తరణ

ఏఐ, డిజిటల్ హెల్త్ రికార్డులకు ప్రాధాన్యత ఇవ్వాలని సీఎం ఆదేశం

ప్రజల ఆరోగ్య సమాచారానికి పూర్తి భద్రత, గోప్యత

కుటుంబాలపై వైద్య ఖర్చుల భారం తగ్గించడమే లక్ష్యం





## కేసీఆర్ పాలన ప్రజా సంక్షేమంగా సాగితే.. రేవంత్ పాలన భూముల వ్యాపారంగా సాగుతోంది: హరీశ్

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్ణయాల వల్ల హైదరాబాద్ బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింటోందన్న హరీశ్

పార్కులు, ప్లాట్లు, ప్రభుత్వ స్థలాలు కనిపిస్తే అక్కడ భూములను అమ్మేస్తున్నారని ఆరోపణ

లక్షల ఎకరాల అసైన్డ్ భూములను లాక్కొంటున్నారని మండిపాటు

## డిప్యూటీ సీఎం, ఉత్తమ్‌తో కొండా మురళి భేటీ.. కుమార్తె వివాదంపైనే చర్చ?

కుమార్తె వ్యాఖ్యల వివాదం నేపథ్యంలో ప్రాధాన్యత సంతరించుకున్న సమావేశం

మంత్రి సురేఖపై చర్యలు తీసుకోవాలని క్రమశిక్షణ సంఘం సిఫార్సు చేసినట్లు ప్రచారం

పార్టీ మారేది లేదన్న కొండా మురళి

గాంధీ కుటుంబంపై పూర్తి విశ్వాసం ఉందని వెల్లడి



# దివిక్ అగర్వాల్ జన్మదిన వేడుక- పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ

### బేగంబజార్ మాతాజీ ఆలయంలో అన్నప్రసాద వితరణ





వనస్థలిపురం మన వార్త మిర్రర్ ప్రతినిధి

వనస్థలిపురం కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో దివిక్ అగర్వాల్ జన్మదిన వేడుక సందర్భంగా పాఠశాల విద్యార్థులకు అల్పాహార వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. కృష్ణ గోపాల్ సేవాసమితి ఆధ్వర్యంలో బేగంబజార్ మాతాజీ ఆలయంలో గోశాల ప్రాంగణంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాలు నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు కృష్ణ గోపాల్ సేవాసమితి సభ్యులు దివిక్ అగర్వాల్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. డాక్టర్ కపిల్ కుమార్ అగర్వాల్ మాట్లాడుతూ మానవసేవే- మాధవసేవ అనే సంకల్పంతో ఒకే రోజున 300 మంది విద్యార్థులకు అల్పాహార వితరణ, బేగంబజార్ మాతాజీ ఆలయంలో 200 మంది భక్తులకు అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించామని తెలిపారు. సేవా సంకల్పం ఉన్న ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ పాల్గొనాలని తెలిపారు

# తెలంగాణ గిరిజన సర్పంచుల పోరం రాష్ట్ర అధ్యక్షులుగా భూక్య సంతోష్ నాయక్ ఏకగ్రీవ ఎన్నిక

### ప్రతి తండా సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకు వెళ్తా- భూక్య సంతోష్ నాయక్

యాదాద్రి మన వార్త మిర్రర్ ప్రతినిధి

యాదాద్రి భువనగిరి జిల్లా తుర్కపల్లి మండలం లోని సంగ్య తండకు చెందిన జెతురం తండ గ్రామపంచాయతీ సర్పంచ్ నిన్న హైదరాబాద్లోని సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం రాష్ట్ర సదస్సు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల సర్పంచులు పాల్గొనడం జరిగింది, ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సర్పంచ్ ఫోరం వ్యవస్థాపకులు,రాష్ట్ర అధ్యక్షులుగా భూక్య సంతోష్ నాయక్ గారిని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది, ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన తెలంగాణ గిరిజన సర్పంచ్ లు అందరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలియజేశారు, నాపై నమ్మకంతో విశ్వాసంతో మీరు ఇచ్చిన అవకాశాన్ని తండాలు గూడాలు గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తానని తండాల, గ్రామాల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే దిశగా ముందుకు సాగుతానని, రాష్ట్రంలో ఏ యొక్క సర్పంచులకు ఎలాంటి ఇబ్బందులు కలిగిన వారికి అందుబాటులో ఉంటామని తెలియజేశారు, అలాగే త్వరలో జిల్లా సదస్సులు ఏర్పాటు చేసి త్వరలోనే వెయ్యి నుండి రెండు



వేల మంది సర్పంచ్లతో రాష్ట్రంలో భారీ ఎత్తున మీటింగ్ ని నిర్వహించబోతున్నామని తెలియజేశారు ఈ కార్యక్రమంలో రాష్ట్ర సర్పంచులు అందరూ పాల్గొన్నారు

# హైదరాబాద్ లోని గన్ పార్క్ వద్ద కుల గణన చేపాట్టాలని బిసీల ఆందోళన

### హాజరైన తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఉప్పరి శేఖర్ సగర





హైదరాబాద్ మన వార్త మిర్రర్ ప్రతినిధిజాతి జనగణనలో బీసీ కాలం చేర్చాలని డిమాండ్ చేస్తూ ఈ రోజు హైదరాబాద్ గన్ పార్క్ అమరవీరుల స్థూపం దగ్గర బీసీ రిజర్వేషన్ల ఆధ్యులు, బీసీలకు ఆరాధ్యులు అయినటువంటి బీపీ మండల్ 109 వ జయంతి సందర్భంగా బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని చేపట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ శాసనసభాపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి, మాజీ మంత్రి వి. శ్రీనివాస్ గౌడ్, బీసీ జేఏసీ కో చైర్మన్, తెలంగాణ సగర సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పరి శేఖర్ సగర లు హాజరై బీపీ మండల్ చిత్రపటానికి పూలమాలతో నివాళులర్పించారు. అనంతరం బీపీ మండల్ సిఫారసులను అమలు చేయాలని ఆందోళన చేపట్టారు.బిసి సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు కుల్కచర్ల శ్రీనివాస్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో బీసీ జేఏసీ వర్కింగ్ చైర్మన్ గుజ్జ కృష్ణ, బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి, బీసీ యువజన సంఘం జాతీయ అధ్యక్షులు కనకాల శ్యామ్ కుర్మా, బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు గౌడుగు మహేష్ యాదవ్, సంచార జాతుల సంఘం అధ్యక్షులు కాటేపల్లి వీరస్వామి, బీసీ సంఘాల నేతలు, సంఘాన్ని మల్లేశ్వర్, ముకురాల చంద్రశేఖర్ గౌడ్, రావులకోల్ నరేష్ ప్రజాపతి,తారాకేశ్వరి, భూదాని సదానందం, పానుగంటి విజయ్ గౌడ్, గోధ వరుణ్ గౌడ్, లక్ష్మణ్, సమత యాదవ్, నరసింహ చారి, అంతోష్ బ్రహ్మాచారి, ఉదయ్ నేత, శివమ్మ, వరలక్ష్మి, రాజేశ్వరి, అంజమ్మ, బండిగారి రాజు, పద్మావతి, మణికంత కుర్మా, నరసమ్మ, కే నారి యాదవ్, జస్వంత్, నవీన్, దినేష్, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యల సాధనకు మహాధర్నా



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26

అపరిష్కృతంగా ఉన్న ఉద్యోగ, ఉపాధ్యాయ సమస్యల పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 1 న హైదరాబాద్ లో మహా ధర్నా తలపెట్టినట్లు పిఆర్టియు టిఎస్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బోయినపెల్లి ఆనంద్ రావు, యాళ్ల అమర్నాథ్ రెడ్డి అన్నారు. రాయికల్ లో బుధవారం జరిగిన పీఆర్టియు మండల శాఖ నూతన కార్యవర్గం ఎన్నిక సమావేశంలో వారు మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధర పెరుగుతున్నందున పీఆర్సీ ని వెంటనే ఇవ్వాలని, సిపిఎస్ ను వెంటనే రద్దు చేసి పాత పెన్షన్ వర్తింప చేయాలని డిమాండ్ చేశారు. పెండింగ్ లో డిఏ లు అందజేయాలని కోరారు. అనంతరం పది సంవత్సరాలుగా రాయికల్ మండలంలో సంఘ బలోపేతానికి కృషి చేసిన రాపర్తి నర్సయ్య ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు పొన్నం రమేష్, కుంబాల శ్రీనివాస్, జిల్లా అసోసియేట్ అధ్యక్షులు కన్నవేని మల్లారెడ్డి, రాష్ట్ర కార్యదర్శి గాజంగి రాజేశం,జాదవ్ వసంత రావు రాజ్ మహమ్మద్, జగిత్యాల రూరల్ అధ్యక్షులు రాచర్ల చంద్ర శేఖర్, మాజీ అధ్యక్షులు రాపర్తి నర్సయ్య, చెట్పల్లి బాపు రావు, ఉసకోల రాము, మాచర్ల మహేష్, తాటిపాముల రమేష్, తదితరులు పాల్గొన్నారు.

## పీఆర్ టీయూ టిఎస్ రాయికల్ మండల కార్యవర్గం ఎన్నిక

పీఆర్ టీయూ టిఎస్ రాయికల్ మండల అధ్యక్షులుగా అంతడుపుల గంగారాజం, ప్రధాన కార్యదర్శిగా దొంతి సతీష్, అసోసియేట్ అధ్యక్షులుగా కడకుంట్ల అభయ్ రాజ్, మహిళా అసోసియేట్ అధ్యక్షులుగా గుండేటి తరంగిణి, ఉపాధ్యక్షులుగా చిలివేరి రమేష్, గాజుల కిరణ్, మహిళా ఉపాధ్యక్షులుగా సంగర్తి శోభ, కొక్కుల సుజాత, కార్యదర్శులుగా నాంపల్లి హరికృష్ణ, ఏలేటి ప్రతాప్, మహిళా కార్యదర్శులు గా పర్లపల్లి స్వర్ణ లత , పొన్నాల ప్రవళికలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.



# విదేశీ విద్యా పర్యటనకు ఎంపిక



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని కుమ్మరి పల్లె ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న విదేశీ విద్యా అధ్యయనానికి గాను సింగపూర్ దేశ పర్యటనకు ఎంపిక కావడం జరిగింది. సెప్టెంబర్ 19 నుండి 26 వరకు జరిగే ఈ పర్యటనలో ఆ దేశంలో నిర్వహిస్తున్న ఉత్తమ బోధనా విధానాలను పరిశీలించి ప్రభుత్వానికి నివేదిక సమర్పించనున్నారు. ఈ సందర్భంగా అభయ్ రాజ్ ను జిల్లా విద్యాధికారి రాము, రాయికల్ మండల విద్యాధికారి రాఘవులు, మండల ఉపాధ్యాయులు, తదితరులు అభినందించారు.



# జగిత్యాల లో పద్య పఠన పోటీలు

### తెలుగు భాషా ఫోరం జగిత్యాల జిల్లా శాఖ వారి ఆధ్వర్యంలో పద్య పఠన పోటీలు

వార్త మిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగష్టు 26జగిత్యాల జిల్లా భాషోపాధ్యాయులు మరో బృహత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. తెలంగాణా భాషా దినోత్సవ శుభ సందర్భంగా తెలుగు భాషకు ఆయువు పట్టు పద్యం అని, మన భాషకు సొగసును తెచ్చేది పద్యమని గ్రహించి, పద్యం పై మక్కువను పెంచడానికి పద్య పఠన పోటీలను నిర్వహించనున్నారు. పద్యంలోని విశిష్టతను, రాసానుభూతిని తెలియజేయాలనీ జగిత్యాల జిల్లా శాఖ వారు ఈ ప్రక్రియను చేపట్టారు. 6వ, 7వ తరగతి వారు జూనియర్స్ గాను, 8వ, 9వ, 10వ తరగతి వారు సీనియర్స్ గా సెప్టెంబర్ 2 తేదీన మండల స్థా యిలో పోటీలు నిర్వహించి, సెప్టెంబర్ 8 తేదీన జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించి, విజేతలకు బహుమతుల ప్రధానం చేయనున్నట్లు, తెలుగు ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనాలని, జిల్లా అధ్యక్షులు శేషగిరి, ప్రధాన కార్యదర్శి గంగాధర్ గార్లు తెలియజేసారు.



# దేశ రక్షణపై ప్రతి ఒక్కరూ బాధ్యత తీసుకోవాలి

### -- రక్షాబంధన్ వేడుకల్లో ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ పిలుపు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగస్టు 26ప్రపంచ దేశాలన్నీ నేడు భారత్ వైపు ఆసక్తిగా చూస్తున్నాయని, 2047 నాటికి అభివృద్ధి చెందిన భారతదేశం దిశగా దేశం వేగంగా ప్రయాణిస్తోందని ఆర్ఎస్ఎస్ తెలంగాణ ప్రాంత సహకార్యవాహ్ ప్రముఖ్ తిరుమల్ జీ అన్నారు. రాయికల్ పట్టణ కేంద్రంలోని బాలికల ఉన్నత పాఠశాలలో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య వక్తగా పాల్గొన్న తిరుమల్ జీ మాట్లాడుతూ దేశ ఔన్నత్యం, అభివృద్ధి కోసం ప్రతి భారతీయుడు తన బాధ్యతను గుర్తించి పనిచేయాలని పిలుపునిచ్చారు. భారతీయ సమాజం మరింత బలోపేతం కావాల్సిన అవసరం ఉందని, దేశ భవిష్యత్తు కోసం ప్రతి కుటుంబం బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు. ఆడపిల్లలు లవ్ జిహాద్ వంటి మోసపూరిత పరిణామాల బారిన పడకుండా కుటుంబాలు అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. భారతదేశంలోని ఆరు లక్షల గ్రామాల్లో నిత్య శాఖలు నిర్వహించే లక్ష్యంతో ముందుకు సాగాలని తెలిపారు. సెప్టెంబర్ 24 నుంచి అక్టోబర్ 4 వరకు ప్రతి గ్రామంలో శాఖ కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేయాలని స్వయంసేవకులకు పిలుపునిచ్చారు. ప్రతి భారతీయుడు వందేమాతరం గేయాన్ని పూర్తిగా నేర్చుకోవాలని, కుటుంబ రక్షణతో పాటు దేశ రక్షణను కూడా తన బాధ్యతగా స్వీకరించాలని అన్నారు. దేశభక్తి, క్రమశిక్షణ, సామాజిక ఐక్యతతో సమాజ నిర్మాణంలో యువత ముందుండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వయంసేవకులు, విద్యార్థులు, రాయికల్ పట్టణ ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.




# పెండింగ్ ప్రాజెక్టుల నిధుల సాధనకు పాదయాత్ర

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 26

యాదాద్రి భువనగిరి జిల్లాలో పెండింగ్ లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులకు నిధులు విడుదల చేయాలి వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేస్తూ ఈనెల 29,30,31, తేదీల్లో బోనగిరి నుండి హైదరాబాద్ వరకు పాదయాత్ర నిర్వహిస్తున్నట్టు సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు జక్కిడి దేవేందర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మండలం పెద్ద కొండూరు గ్రామం లోని పోస్టర్ ఆవిష్కరణ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ జిల్లా ఏర్పడి చాలా రోజులు అవుతున్న పెండింగ్ ప్రాజెక్టులు పూర్తి కాలేదని ఇది ప్రభుత్వ నిర్లక్ష్యం చేస్తుందని మండిపడ్డారు. పిల్లాయిపల్లి,ధర్మారెడ్డిపల్లి,గంధమల్ల,చర్లగూడెం కాలువలకు నిధుల కొరత లేకుండా పూర్తి చేయాలని డిమాండ్ చేశారు.మూడు రోజులు పాదయాత్ర అనంతరం 31వ తేదీన హైదరాబాదులోని ఇందిరాపార్కు వద్ద నిర్వచించే మహాధర్నా విజయవంతం చేయాలని ప్రజలకు పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో శాఖ కార్యదర్శి జక్కిడి రమణారెడ్డి, గ్రామ వార్డు మెంబర్ సంజీవ రమేష్,దుర్క సత్తయ్య , జక్కిడి బాల్ రెడ్డి ,తదితరులు పాల్గొన్నారు..

# కిడ్నీ వ్యాధులకు అత్యాధునిక వైద్య సేవలు

**రోబోటిక్ కిడ్నీ శస్త్రచికిత్సలు, అధునాతన డయాలసిస్ విధానాలు అందుబాటులో**

**యశోద హాస్పిటల్స్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మామిడి ప్రణీత్ రామ్**




వార్తమిర్రర్ జగిత్యాల ప్రతినిధి ఆగస్టు 26:
కిడ్నీ వ్యాధులతో బాధపడుతున్న రోగులకు యశోద హాస్పిటల్స్‌లో అత్యాధునిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్ కన్సల్టెంట్ నెఫ్రాలజిస్ట్ డాక్టర్ మామిడి ప్రణీత్ రామ్ తెలిపారు. బుధవారం పట్టణంలోని ఓ హోటల్‌లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన కిడ్నీ వ్యాధుల చికిత్సలో అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య విధానాలను వివరించారు. యశోద హాస్పిటల్స్ సికింద్రాబాద్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలకు అత్యాధునిక సదుపాయాలు ఉన్నాయని తెలిపారు. వివిధ రక్త వర్గాలకు చెందిన దాత, గ్రహీతల మధ్య కూడా ఏబీఓ ఇన్‌కాంపాటిబుల్ కిడ్నీ ట్రాన్స్‌ప్లాంట్, స్వాప్ ట్రాన్స్‌ప్లాంట్ వంటి అధునాతన విధానాల ద్వారా కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్సలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యంత ఖచ్చితత్వంతో, తక్కువ రక్తస్రావంతో పాటు రోగి త్వరగా కోలుకునే అవకాశాలను కల్పించే రోబోటిక్ కిడ్నీ శస్త్రచికిత్సలు కూడా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కిడ్నీ పనితీరు పూర్తిగా దెబ్బతిన్న రోగులకు నిరంతర అంబులేటరీ పెరిటోనియల్ డయాలసిస్ (సిఏపిడి), హీమోడయాలసిస్‌తో పాటు అత్యవసర, తీవ్ర అనారోగ్య పరిస్థితుల్లో ఉన్న రోగులకు ఉపయోగించే సి ఆర్ ఆర్ టి వంటి అధునాతన డయాలసిస్ సేవలు అందిస్తున్నట్లు వివరించారు. దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధులు, అధిక రక్తపోటు, ఆధునిక కిడ్నీ స్టోన్ సమస్యలకు కూడా సమగ్ర చికిత్స అందుబాటులో ఉందన్నారు. కిడ్నీ రాళ్ల చికిత్సలో లేజర్, షాక్‌వేవ్ థెరపీ వంటి ఆధునిక విధానాలను వినియోగిస్తున్నట్లు చెప్పారు. అధిక రక్తపోటు, మధుమేహంతో బాధపడుతున్న వారికి కిడ్నీ వ్యాధులు వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని డాక్టర్ ప్రణీత్ రామ్ హెచ్చరించారు. కిడ్నీ వ్యాధులను నిర్లక్ష్యం చేయకుండా ప్రారంభ దశలోనే గుర్తించి చికిత్స పొందడం ముఖ్యమన్నారు. కిడ్నీ పనితీరు తీవ్రంగా దెబ్బతిన్న సందర్భాల్లో డయాలసిస్ ఒక సహాయక చికిత్స మాత్రమేనని, పరిస్థితిని బట్టి కిడ్నీ మార్పిడి అవసరం కావచ్చని తెలిపారు. పాదాల వాపు, మూత్ర విసర్జనలో మార్పులు, మూత్ర పరిమాణంలో మార్పులు వంటి లక్షణాలను నిర్లక్ష్యం చేయరాదని సూచించారు. ఇలాంటి లక్షణాలు కనిపించిన వెంటనే నిపుణులైన వైద్యులను సంప్రదించి అవసరమైన స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని డాక్టర్ ప్రణీత్ రామ్ సూచించారు.

# చందంపేటలో అనుమతులు లేకుండా అక్రమ వెంచర్లు..

**రియల్ ఎస్టేట్ దళారుల ఇష్టారాజ్యం.. రోడ్ల వెంబడి చెట్ల తొలగింపు**

**కాలువలోనే పడేసిన చెట్ల కొమ్మలు.. అధికారుల పర్యవేక్షణపై ప్రశ్నలు**

**"పంచాయతీ అనుమతి తప్పనిసరి.. ఉల్లంఘిస్తే చర్యలు తప్పవు" --- కార్యదర్శి**



చందంపేట ఆగస్టు 26 వార్త మిర్రర్::చందంపేట మండలం గుంటిపల్లి గ్రామంలో బంజారా నగర్ తండా సమీపంలో గ్రామపంచాయతీ అనుమతులు పొందకుండానే కొందరు రియల్ ఎస్టేట్ దళారులు వెంచర్ల ఏర్పాటుకు తెరలేపుతున్నారనే ఆరోపణలు స్థానికంగా కలకలం రేపుతున్నాయి. వెంచర్లకు అడ్డుగా ఉన్న రోడ్లకు ఇరువైపులా ఉన్న చెట్లను తొలగిస్తూ.. పచ్చదనంపై కత్తెర వేస్తున్నారని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

**చెట్లను నరికేశారు.. కాలువలో పడేశారు!**

వెంచర్ల అభివృద్ధి పేరుతో తొలగించిన (రోడ్డుకు ఇరువైపులా ఉండే కానుగ చెట్లు) చెట్లను సక్రమంగా తరలించకుండా డిండి (గుండ్లపల్లి) రిజర్వాయర్ నుండి చందంపేట మండలంలోని గ్రామాలకు వెళ్లేకాలువల్లోనే పడేయడం మరింత వివాదాస్పదంగా మారింది. ప్రజలకు, పర్యావరణానికి సంబంధించిన అంశాల్లో నిబంధనలు పాటించాల్సి ఉండగా.. అనుమతులు లేకుండా ఇలాంటి పనులు ఎలా జరుగుతున్నాయనే ప్రశ్నలు వినిపిస్తున్నాయి.

**అధికారుల నిఘా ఎక్కడ?**

గ్రామపంచాయతీ పరిధిలో వెంచర్లు ఏర్పాటు చేయాలంటే సంబంధిత అనుమతులు,



నిబంధనలు పాటించాల్సి ఉంటుంది. అయినప్పటికీ అనుమతులు లేకుండా పనులు జరుగుతున్నట్లు ఆరోపణలు వస్తుండటంతో అధికారుల పర్యవేక్షణపై కూడా సందేహాలు వ్యక్తమవుతున్నాయి. అక్రమ వెంచర్లను గుర్తించి పనులను నిలిపివేసి, నిబంధనలు ఉల్లంఘించిన వారిపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

**కార్యదర్శి వివరణ::::::**

"గ్రామపంచాయతీ అనుమతి లేకుండా వెంచర్లు ఏర్పాటు చేస్తే ప్రభుత్వ నిబంధనల ప్రకారం చర్యలు తప్పవు. అనుమతులు లేకుండా చేపట్టే పనులను ఉపేక్షించేది లేదు" అని గ్రామపంచాయతీ కార్యదర్శి స్పష్టం చేసినట్లు సమాచారం.అయితే మాటలకే పరిమితం కాకుండా.. క్షేత్రస్థాయిలో అక్రమ వెంచర్లపై అధికారులు ఎలాంటి చర్యలు తీసుకుంటారో వేచి చూడాల్సిందే.ప్రజల ప్రశ్న ఒక్కటే --- అనుమతులు లేకుంటే వెంచర్ పనులు ఎలా సాగుతున్నాయి? చెట్లను తొలగించేందుకు ఎవరు అనుమతి ఇచ్చారు? అధికారుల కళ్లముందే ఈ వ్యవహారం జరుగుతుంటే బాధ్యత ఎవరిది?



# అదుపు తప్పుతోన్న రాజన్న క్యాడర్

**కంట్రోల్ చేయకపోతే అయనకే నష్టం**

**నియోజకవర్గంలోని ప్రతి మండలంలోనూ రాజన్న పేరు చెప్పుకుని సెటిల్మెంట్లు చేస్తోన్న కొందరు నేతలు**

**బిఆర్ఎస్ పార్టీకి చెందిన మహిళా సర్పంచులను కొంతమంది కాంగ్రెస్ నేతలు వేధిస్తున్నట్లు ఆరోపణలు**

**రాజన్న మద్దతు ఉందంటూ రెచ్చిపోతున్న కొంతమంది ద్వితీయ శ్రేణి నాయకులు**

**ద్వితీయ శ్రేణి నేతల తీరుతో ప్రజల్లో రాజన్న ప్రతిష్ట మసక బారే ఛాన్స్**



గణేష్ సాగర్ / మన వార్త మిర్రర్ ప్రతినిధి
మునుగోడు నియోజకవర్గ శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డికి రాష్ట్రవ్యాప్తంగా మంచి పేరున్న, మునుగోడు నియోజకవర్గం లో కొందరు కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకుల వ్యవహార శైలి వల్ల ఆయన ప్రతిష్ట మసక బారే ప్రమాదం ఉందన్న వాదనలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గ పరిధిలోని పాలు మండలాలలో ద్వితీయ శ్రేణి నేతలు రాజన్న పేరు చెప్పుకొని సెటిల్మెంట్ దందాలకు పాల్పడుతున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. అలాగే నియోజకవర్గ పరిధి లోని పలు పంచాయతీల్లో ప్రతిపక్షం పార్టీకి చెందిన ప్రజా ప్రతినిధులను, కాంగ్రెస్ పార్టీ నాయకులు వేధిస్తున్నారన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలోని అన్ని మండలాల్లో కొందరు భూ తగాదాలు సృష్టిస్తూ, పబ్బం గడుపుకుంటున్నారనే విమర్శలు ఉన్నాయి. కాంగ్రెస్ పార్టీకి చెందని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు అందకుండా చేస్తూ, భారత రాష్ట్ర సమితి మద్దతు గెలిచిన మహిళ సర్పంచులను కొంతమంది ద్వితీయ శ్రేణి కాంగ్రెస్ నాయకులు ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. చిల్లాపురం దళిత సర్పంచ్ పై దాడి హత్యాయత్నం మరవకముందే, లింగవారి గూడెం సర్పంచ్ పై అనుచిత వాక్యాలు చేస్తూ, బెదిరిస్తున్నారని బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నర్రా స్వామి వెల్లడించారు. మా వెనకాల ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి మద్దతు ఉందంటూ సోషల్ మీడియా ద్వారా, ఇతర సభలు సమావేశాలలో ఒక సర్పంచ్ ని అవమానపరుస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వ్యక్తిగతంగా అవమానించడం, బెదిరించడం, రాజకీయంగా వేధించడం, ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ఈ ఆరోపణలపై సంబంధిత అధికారులు నిష్పక్షపాతంగా విచారణ జరిపి మహిళా సర్పంచ్ ను వేధిస్తున్న వారిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. మునుగోడు నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి అనుచరుల మంటూ కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు, ప్రజా ప్రతినిధులు, ల్యాండ్ సెటిల్మెంట్ లు, ఇండ్ల కొనుగోలులో, ఇందిరమ్మ ఇండ్ల మంజూరీలోనూ జోక్యం చేసుకుంటున్నారని ఆరోపణలు వినిపిస్తున్నాయి. నియోజకవర్గంలో అన్ని మండలాల్లో ప్రతి విషయంలో కాంగ్రెస్ పార్టీ ద్వితీయ శ్రేణి నాయకులు తలదూరుస్తూ, రాజన్నకు చెడ్డ పేరు తెస్తున్నారనేది, దీనివల్ల ఆయన ప్రతిష్ట దెబ్బతినే ప్రమాదం ఉందన్న పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆవేదన వ్యక్తం అవుతుంది.

# మహాధర్నాను విజయవంతం చేయాలి....

**టీజీయూఎస్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు.....**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఆగష్టు 26
జగిత్యాల జిల్లా కలెక్టరేట్ ఎదుట ఆగస్టు 27న గురువారం రాష్ట్ర ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించనున్న మహాధర్నాను ఉద్యోగులు, ఉపాధ్యాయులు, కార్మికులు, పెన్షనర్లు, గెజిటెడ్ అధికారులు, అంగన్‌వాడీ టీచర్లు, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని తెలంగాణ గిరిజన ఉపాధ్యాయ సంఘం (టీజీయూఎస్) జగిత్యాల జిల్లా అధ్యక్షులు నునావత్ రాజు పిలుపునిచ్చారు. ఉద్యోగుల అపరిష్కృతంగా ఉన్న 64 సమస్యల పరిష్కారంలో భాగంగా పి ఆర్ సి అమలు, డిఎ, సీపి ఎస్ రద్దు, ఎహెచ్ఎస్, పెండింగ్ బిల్లుల చెల్లింపు తదితర ప్రధాన సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు ఈ మహాధర్నా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అందరూ వెళు న్నారు కదా నేను ఒక్కరినే వెళ్లకపోతే ఏమవుతుంది. సమస్యలు పరిష్కారమైనప్పుడు నాకు కూడా ప్రయోజనం కలుగుతుంది. అనే వ్యక్తిగత ఆలోచనను పక్కన పెట్టాలని, ఉద్యోగుల సమస్యలు పరిష్కారం కావాలంటే ప్రతి ఒక్కరూ తమ బాధ్యతగా భావించి ఉద్యమంలో భాగస్వాములు కావాలని నునావత్ రాజు కోరారు. మన హక్కుల కోసం మన భవిష్యత్తు కోసం మన సమస్యల పరిష్కారం కోసం ఉద్యోగులంతా ఐక్యంగా కదిలి మహాధర్నాను విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.







# మద్దెలమ్మ దేవాలయంలో నూతన వినాయక,శివలింగ ప్రతిష్టాపన,,

**దేవాలయ శాశ్వత వ్యవస్థాపక అధ్యక్షులు, గోశిక స్వామి**

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఆగస్టు 26
చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రం లోని మణికంఠ నగర్ లో శ్రీశ్రీశ్రీ మద్దెలమ్మ అమ్మవారి దేవాలయంలో పదవ వార్షిక బోనాల మహోత్సవం సందర్భంగా గణపతి పూజ, అఖండ దీపారాధన, ధ్వజారోహణం, వరసిద్ధి వినాయక నందీశ్వర సహిత శివలింగ,శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ప్రతిష్ట మహోత్సవం నిర్వహించడం జరిగింది. శివన నక్షత్ర యుక్త, తులా లగ్నమున యంత్ర ప్రతిష్ట, విగ్రహ ప్రతిష్ట, పూర్ణాహుతి ఆశీర్వచనము మొదలగు కార్యక్రమాలు తదనంతరము తీర్థ ప్రసాద వితరణ జరిగింది. 27న శ్రీ శివ భక్త మార్కండేయ స్వామి దేవస్థానం నుండి అమ్మవారికి మహిళా భక్తులచి బోనాలతో బొడ్రాయి చుట్టూ తిరిగి మద్దెలమ్మ అమ్మవారికి బోనాలు సమర్పించే కార్యక్రమం ఉంటుందని అనంతరము అన్న ప్రసాదన్న వితరణ కార్యక్రమం జరుపబడునని వివరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన అధ్యక్షులు గుర్రం నరసింహ, కార్యదర్శి గోశిక అంజయ్య, చేనేత సహకార సంఘం అధ్యక్షులు బడుగు మోహన్ బాబు, మార్కండేయ స్వామి దేవాలయ అధ్యక్షులు బడుగు ప్రకాష్,ఉపాధ్యక్షులు వనం రాజు, చిక్క నరహరి, సహాయ కార్యదర్శి కందగట్ల ఆనంద్, సుంకి రవికుమార్, గోశిక కరుణాకర్, పిల్లలమర్రి యాదగిరి, గోశిక భాస్కర్, కర్నాటి శ్రీనివాసులు, కడవేరు శంకరయ్య, రుద్ర యాదగిరి, కోడి వనిత, వనం జయశ్రీ, గడ్డం పద్మ శ్రీ, గోశిక సత్యనారాయణ, గోశిక రవి, గోషిక వెంకటేశం, పాల్గొనడం జరిగింది...